కథ

# నన్ను క్షమించవూ

కిటికీల గుండా సూర్యకిరణాలు ముఖంపై పడటంతో మెలకువ వచ్చింది చంద్రశేఖర్‌కి. లేలేత సూర్యకిరణాలు ఈరోజు నువ్వు లేవకముందే నేనొచ్చేసా చూడు అన్నట్లనిపించడంతో చటుక్కున కళ్ళు తెరిచాడు.

రోజూ లేవగానే వినవచ్చే వెంకటేశ్వర ుప్రభాతం ఇంకా వినబడటం లేదేమిటని క ంత ఆశ్చర్యపడుతూ లేచాడు.

అప్పుడు గుర్తొచ్చింది శిరీష తమ్ముడి ్ళని వాళ్ళ అమ్మా వాళ్ళింటికి వెళ్ళిన విషయం. ందా రేళ్ళ వైవాహిక జీవితంలో అతనిని వదిలి వె ంది బహుశా ఇదే మొదటిసారేమో. ఆమె అ , చెల్లెళ్ళు, అమ్మా వాళ్ళు అంతా చుట్టూ దగ్గర గ్గర ఊర్లలో కేవలం రెండు, మూడు గంటల ప్ర ణంతో చేరవచ్చేలా ఉండటంతో ఎవరింటికి వెళ్ళినా మళ్ళీ ఏ అర్ధరాత్రి వరకైనా ఇల్లు చేరటంగాని, రాత్రి ఇద్దరూ అక్కడే ఉండి ప్రొద్దుటే రావటంగాని చేయడం వల్ల తను లేకుండా ఇంట్లో ఒక్కడూ ఉండే పరిస్థితి ఎన్నడూ రాలేదు.

మౌనంగా లేచి కాలకృత్యాలు తీర్చుకుని డైనింగ్ హాల్లోకొచ్చాడు. ఫ్లవర్ వాజ్‌లోని పూలు వాడిపోయి, ''చూసావా! నన్ను పట్టించుకునే నాధుడే లేరు' అన్నట్లు అనిపించడంతో చిరునవ్వుతో వాటిని తీసి క ి పెడుతుండగా కాఫీ కప్పుతో సుశీలమ్మ వచ్చిం.

అందుకుంటూ ''నువ్వు తీసుకున్నావమ '' అన్నాడు.

''ఆ'' అంటూ వెళ్ళిపోయింది.

రాత్రి శిరీష ఆలోచనలతో నిద్ర సరిగా ప క పోవటంతో ఏ తెల్లవారు ఝామునో నిద్రపట్టి . అందుకేనేమో కళ్ళు మండుతున్నట్లనిపించా . కళ్ళు ఎర్రగా ఉంటే ''ఏంటి గురూ!..రాత్రం నిద్రపోలేదా'' అంటూ కొంటెగా ఆటపట్టి ే కొలీగ్స్ గుర్తొచ్చారు. పాపం, వాళ్ళనుకున్నంద కాకుండా మరొకందుకు అని వాళ్ళకి తెలియ . తెలియజెప్పి మనసులోని మధురభావాలను ఖ చేసుకోలేడు తను అని అనుకుంటూ పే ముందేసుక్కూర్చున్నాడు చంద్రశేఖర్.

''స్నానానికి నీళ్ళు తోడానురా..ఆఫీస్‌కి టై ఫుతోంది'' అన్న అమ్మ కేకతో పేపర్ పక్క పెట్టాడు. ఇంట్లో ఎప్పుడూ విన్పించే శిరీష కా జెల మృదుమధుర శబ్దం, గాజుల గలగల ఇల్లంతా బోసిపోయినట్లనిపించింది. తమ్ము పెళ్ళికని శిరీష వెళ్ళి రెండు రోజులు కాలేదు. తన ప్పుడే ఎన్నో యుగాలయినట్లనిపిస్తుంది. అం కనే అన్నారేమో దేని విలువ అయినా అది మన రున్నప్పుడు కాక, మన నుండి దూరంగా వెళ్ళి యినప్పుడే తెలుస్తుందని. దూరమెక్కువయితే కొంది మనసులు దగ్గరవుతాయట.

స్నానం చేసి, దేవుడి దగ్గర బొట్టు పెట్టుకుని బట్టలకోసం బీరువా తెరిచాడు. పైనే కనిపించింది ఆ డ్రెస్. తన బర్త్‌డే రోజు తనకు తెలియకుండా శిరీష తనకోసం తెచ్చిన డ్రెస్. వాళ్ళ అమ్మా వాళ్ళింట్లో దాచుకున్న డబ్బులతో తనను సర్‌ప్రైజ్ చేయాలని తెచ్చిన డ్రెస్. అసలు అప్పటివరకు తన బర్త్‌డేను ఎప్పుడూ సెలబ్రేట్ చేసుకోలేదు. డేట్ శిరీష చెప్పమన్నా తను చెప్పలేదు. కాని ఎలా కనుక్కుందో..బహుశా రికార్డ్సు చూసి వుంటుంది. ఆ డ్రెస్‌ని చాలా బావుందని ఆఫీస్‌లో కూడా అంతా అడిగారు, ఎక్కడ కొన్నావని. విషయం చెబితే అందరూ శిరీషను ఎంత మెచ్చుకున్నారని.

టిఫిన్ చేయమని తల్లి పిలిచిన పిలుపునకు ఆలోచనల నుండి బయటపడి డైనింగ్‌హాల్లోకి నడిచాడు చంద్రశేఖర్.

అక్కడ ఆలు, పూరీ టిఫిన్ వుంది. అది శిరీషకి చాలా ఇష్టమైన టిఫిన్. ఆలు అంటే పడి చస్తుంది తను. అది వండిన రోజు బాగా వెక్కిరించేవాడు తాను. నీ బర్త్‌డేకి ఆలుపచ్చడి, ఆలు కూరా, ఆలు పులుసు, ఆలు చిప్స్, ఆలు ఆవకాయ, ఆలు మటర్, ఆలు టోస్ట్ అన్నీ చేయిస్తాను అంటే బాగా నవ్వేది.

''ఏమిట్రా! తినకుండా అలా చూస్తున్నావు?'' అన్న తల్లి పిలుపునకు ఈ లోకంలో కొచ్చి తిన్నాననిపించి, వెళుతున్నానని తల్లితో చెప్పి బయల్దేరాడు.

ఆఫీస్‌లోకెళ్ళగానే అంతా మరిచి పనిలో మునిగిపోయాడు. పన్నెండున్నరకు లెటర్ డిక్టేషన్ తీసుకోవటానికి ఇంటర్‌కామ్‌లో స్టెనో శార్వాణిని పిలిచి, ఆరోజు ఓచర్స్ సైన్ చేయసాగాడు.

''గుడ్ మార్నింగ్ సర్'' అంటూ శార్వాణి రావడంతో 'గుడ్‌మార్నింగ్' అంటూ తలెత్తి స్టన్ అయ్యాడు.

ఆమె కట్టుకున్న చీర, తను శిరీష బర్త్‌డేకి కొన్న చీర డిటోగా వున్నాయి. ఆ చీరలో ఎంత బాగుండేది శిరీష. 'చూడు నువ్వు కట్టుకోవడం వల్ల చీర అందం ఎంత పెరిగిందో' అనేవాడు తను. 'అన్నీ అతిశయోక్తలంకారాలే' అంటూ నవ్వేది మురిపెంగా.

''ఏంటి... సర్... ఏదో లెటర్ డిక్టేట్ చేస్తామన్నారు'' అనటంతో ఈ లోకంలోకొచ్చి డిక్టేట్ చేసి పంపించాడు. ఆ తర్వాత సాయంత్రం వరకు అసలు ఆలోచనలు దరికి చేరనంత బిజీ అయిపోయాడు. క్షణం తీరిక లేకుండా గడిచింది. ప్రతీసారి సాయంత్రంలోగా కనీసం ఒక్కసారయినా శిరీష ఫోన్ చేసి సాయంత్రం ప్రోగ్రాం గురించో, భోజనం గురించో, దేని గురించయినా మాట్లాడేది. సాయంత్రం కాగానే అంతా వెళ్లిపోవడంతో తనకు అంత అర్జంట్ వర్కేమీ లేకపోవడంతో కూర్చోబుద్ధి కాలేదు. లేచి బయట కొచ్చాడు. ఇప్పుడే ఇంటికా... ఎట్లాగూ శిరీష లేదు కదా! వెళ్లి ఏం చేయాలి అని ఫ్రెండింటికి బయల్దేరాడు. సగం దూరం వెళ్ళగానే వాళ్ళే ఎటో వెళుతూ కనిపించారు. ఇంక ఎటూ వెళ్ళబుద్ధి కాలేదు. అంతా సరదాగా ఫ్యామిలీతో గడపాలనుకుంటే తను వెళ్లి డిస్టర్బ్ చేయబుద్ధి కాలేదు. అసలు తమ్ముడి పెళ్ళని వారం రోజుల ముందు వాళ్ళమ్మ రమ్మందని శిరీష వెళ్లి రెండు రోజులు కాలేదు, తను ఇలా ఉండలేకపోతున్నాడేమిటి... బహుశా పెళ్లయ్యాక ఇంతవరకు ఎప్పుడూ ఇలా విడిచి ఉండనందుకేమో. శిరీష ఉన్నప్పుడు, ఆఫీస్‌కి వచ్చాక వర్క్‌లో మునిగితే, మళ్ళీ తను ఫోన్ చేసేవరకు టైం తెలిసేది కాదు. ఇప్పుడసలు ఏ క్షణం ఏ వస్తువు చూసినా తనే గుర్తొస్తుందేమిటి? అనుకున్నాడు.

దార్లో గుడి కనిపించగానే కాస్త ప్రశాంతంగా ఉందామనుకుంటూ లోనికెళ్ళాడు. అదే మొదటిసారి ఒంటరిగా వెళ్లడం. అందుకనేనేమో పూజారి కూడా ''అమ్మగారు రాలేదా బాబూ'' అన్నాడు.

పరధ్యానంగా తలవూపి కోనేటి దగ్గర కూర్చున్నాడు. ఆలయంలోని జేగంటల చప్పుడు, పూజారి వేదమంత్రాలు మనస్సుని ప్రశాంతపరుస్తుంటే, కోనేటి నీటిపై పడి మెరుస్తున్న నీరెండను చూస్తూ కూర్చున్నాడు.

చిన్నప్పుడు అమ్మ, నాన్నలతో పోటీపడుతూ మెట్లెక్కి వచ్చేవారు తను, అన్నయ్య. తమకు శ్లోకాల్ని చెబుతూ ఎన్నో కథలు చెప్పేవారు నాన్న. తను అమ్మకూచి అయితే, అన్నయ్య నాన్నకూచి. అమ్మానాన్నలిద్దరూ ఎప్పటికీ సరదాగా తమ గురించి వాదులాడుకునేవారు.


ఒకసారి తనకు బాగా జ్వరం వచ్చింది. తనకి

అన్నం పెట్టి, అన్నయ్యకు తినిపించింది. తనక ప్పుడు మాట్లాడే ఓపికలేదు, కేవలం వింటూ పడు కున్నాడు. ఇలాగే తర్వాత సరదాగా వాళ్ళిద్దరూ వాదులాడుకునేటప్పుడు కూడా, రాత్రి చిన్న ప్పుడు అన్నయ్యకుగాని, తనకుగాని ఏదైనా జబ్బు చేసే చిన్నదానికైనా ఆదు ర్దాపడి నాన్నెంత హడావుడి చేసేవారో అమ్మ, అమ్మెంత బేలగా ఏడ్చేదో నాన్న...చెప్పేవారు.

మైనా ఏదైనా దెబ్బ తగుల్తుందేమో... బాగా చూసు కుంటారో లేదోనని. ఎందుకో బాధగా అనిపి స్తుంది...' అనేవాడు. తమనే కాదు కనీసం అమ్మను ఒదిలి కూడా ఒక్కరోజు ఉండలేకపోయే వారు. నిజంగా ఇప్పుడు ఇంతకాలం దూరంగా ఎలా ఉండగలుగుతున్నాడో, ఒక్కోసారి అమ్మ కూడా విసుక్కునేది. 'నాలుగు రోజులు మా అక్కా చెల్లెళ్ళతో సరదాగా ఉండనీయరు, నాకు ఇల్లే వైకుంఠం' అని... ఇంట్లో ఎక్కడికి వెళ్ళినా అంతా కలిసే వెళ్ళేవాళ్ళు. అంతా వెక్కిరించేవారు. మీరెక్కడికయినా కల్సే వెళతారు, కలిసే వస్తారని.

ఒకసారి నాన్న ఆఫీస్ తరఫున కొలీగ్స్ అంతా సౌత్‌టూర్‌కి వెళుతూ, చీప్‌లో వస్తుందని నాన్ననీ రమ్మన్నారట. ఫ్యామిలీతో తప్ప ఒక్కడినీ రానని నాన్నంటే వాళ్ళంతా భలే ఆటపట్టించారట. చాలా రోజులయింది నాన్నని, అన్నయ్యా వాళ్ళని చూసి.

ఈసారి వీలు చూసు కుని అందర్నీ ఎటయినా టూర్‌కి తీస్కె



ఇంకాబాగాగుర్తు. మంచంనుండిలే ేదేదో
వాసతూ ఎటో నడుస్తుంటే నాన్న బాగా ; ుపడి
పోయారు. ఆఫీస్‌కి లీవ్‌పెట్టి మూడు జులు
రాత్రి, పగలు తన దగ్గరే కూర్చున్నారు మ్మా
నాన్న. పక్కింటి ఆంటీ వచ్చి, "ఇదేం ఏమ
య్యిందని ఇంతగా నిద్రాహారాలు మానే న్నారు.
మానండి మిమ్మల్ని చూసి పెద్దవాడెలా క్కువి
కుంగిపోని మాస్తున్నాడో" అంటూ బ ంతాన
అన్నం తినమంటే, "వాడలా వుంటే ాకెలా
సహిస్తుంది" అన్నారు. బలవంతాన ఆమె ఇద్దరికీ

తను, అన్నయ్య సెలవులకు ఊరెళ్ళినా రెండు రోజులయినా కాకముందే రమ్మనేవారు నాన్న. 'అబ్బ... నాన్నేంటమ్మ ఒక వారం రోజులు కూడా వేసవి సెలవులకు బయటకు వెళ్ళనివ్వరు' అంటూ తను విసుక్కునే వాడు, అమ్మ దగ్గర. నాన్నేమో 'వాళ్ళను రెండు రోజులైనా చూడకుండా నేనుండలేను సుశీ... ఏమిటో వాళ్ళకు ఏ క్షణ

ఎన్.సుజనాదేవి

ళ్ళాలి. చీకట్లు ముసురుకుంటుండటంతో లేచి బయటకొచ్చాడు.

రోజుకన్నా బిచ్చగాళ్ళకు డబ్బులు ఎక్కువ వేశాడు.

హుండీలో వేసినా వేయకపోయినా బిచ్చగాళ్ళకు వెయ్యకుండా మాత్రం వచ్చేది కాదు శిరీష. 'రాత్రి రెండు రగ్గులు కప్పుకుంటే కాని మనకు చలి ఆగటం లేదు, వాళ్ళెలా ఇంత చలిలో ఆ చాలీచా లని బట్టలతో పడుకుంటున్నారండీ' అనేది.

లేదంటే, 'రాత్రి వచ్చిన వర్షానికి పాపం అంత చిన్న చిన్న పిల్లలు కూడా ఉన్నారు, వీళ్ళు ఎలా.... ఎక్కడ... ఉంటారండీ' అనేది.

దార్లో మల్లెపూలవాడు, 'పూలు వద్దా సార్' అంటుంటే, వద్దన్నాడు. దార్లో బాగా ఆలోచించాడు. 'ఇంకా ఏడు రోజులు పెళ్ళి వుంటే ఇంత త్వరగా ఎందుకు. ఈ రాత్రికి వెళ్ళి రేప్రొద్దున్న వరకు తీసుకొస్తే సరి... మరో నాలుగు రోజులయ్యాక ఎలాగు పెళ్ళికి అమ్మ, తను అంతా వెళతారు' అనుకుని ఇంట్లోకి వెళ్ళగానే కాఫీ తెచ్చిన అమ్మతో-

''అమ్మా... రాత్రికి శిరీష దగ్గరకు వెళ్ళి పు తీసుకొస్తాను. మళ్ళీ అందరం కల్సి తం త వెళదాం పెళ్ళికి'' అన్నాడు.

''నిన్ననే కదా వెళ్ళింది. సరేలే నీకు ఉండ ద్ది కావడం లేదేమో, వెళ్ళేటపుడు నాన్నకు ఉ ం పోస్ట్ చేయాలిరా'' అంది సుశీల.

అలాగేనంటూ, పావుగంట తర్వాత రి ష అయి తల్లి లెటర్ ఇస్తాననటం గుర్తొచ్చి, మె రూంకి వెళ్ళాడు చంద్రశేఖర్. సాధారణంగా ఆ ు వెళ్లడు ఎంతో అవసరమయితే తప్ప. వెళ్ళే కి సుశీల కొంగుతో కళ్ళు తుడుచుకుంటోంది. ది చూసి చాలా ఆశ్చర్యపోయాడు. తల్లిని పరీ గా చూసాడు. తను పట్టించుకోలేదుగాని ఇదివర ికన్నా అమ్మ చాలా నల్లబడింది, చిక్కిపోయిం. కళ్ల చుట్టూ నల్లని వలయాలు, యాభై ఐదు, ర వైకే దెబ్బ పైబడినట్లు ఉంది. తను బాగానే చూ ు కుంటున్నాడే! ఎందుకో మగవాళ్ళలో చాలా ం దికి పెళ్ళయ్యాక తల్లితో అనుబంధం కొంచెం ు తుందేమో... లేకపోతే ఎన్ని రోజులయింది అమ్మ చేతితో గోరుముద్దలు తిని. అమ్మ ఒళ్ళో తలపె కుని పిచ్చాపాటి మాట్లాడుతూ నవ్వుకుని... ఛ. అమ్మను తను సరిగ్గా గమనించడంలేదు తన ప వుడిలో. పనెక్కువయ్యిందా... అయుండ . అన్నిటికీ పనిమనిషుంది. ఎపుడు కావాలం ే అప్పుడు ఫ్యామిలీ డాక్టర్ ఇంటికే వస్తాడు. మ ం బాధ!

అతని అలికిడికి తడబాటుగా చేతిల ఉత్తరం అందించి వెనుదిరగబోతున్న తల్లి చే పట్టుకుంటూ... ''ఏమిటమ్మా... ఎందుకేడు న్నావు?'' అన్నాడు అప్యాయంగా.

''అహ... ఏం లేదురా...'' ఆ కంఠంలో జీ

''నామీదొట్టే... నాతో చెప్పవూ... శిరీ ఏమైనా కష్టపెడుతుందా!'' అన్నాడు. అత తెలుసు శిరీష చాలా బాగా చూసుకుంటుంద. శిరీషే ఇంకా ఎప్పటికీ అనేది... ''ఏమండీ! మా య్యగార్ని కూడా మన దగ్గరే ఉంచుకుందాం, బా




గారి దగ్గరెందుకండీ'' అని తనే. ''సరే తీసుకొద్దాం. అక్కడ పిల్లలున్నారు కాబట్టి ఆయనకక్కడ బాగా కాలక్షేపం... నువ్వొకను..'' అనేవాడు కాని, పని ఒత్తిడిలో ఎప్పుడూ పట్టించుకోలేదు.

''ఛ...ఛ... ఆ పిల్లదేం లేదురా...'' అన్న అమ్మ కళ్ళ నుండి అశ్రువులు జాలువారుతున్నాయి ఆగకుండా. చంద్రశేఖర్‌కి గుండె పిండేసినట్లయింది. మళ్ళీ మళ్ళీ అడిగిన మీదట అతికష్టం మీద తర్వాత చెప్పింది- ''నాన్నని చూడాలనిపిస్తుందిరా...!'' అంటూ.



భూమి పగిలి అందులో కూరుకుపోతే బావుండును అనిపించింది చంద్రశేఖర్‌కి ఆ క్షణాన.

తండ్రిని చూడటానికి తల్లి పడే మనోవేదనను, తల్లి తన నోటిద్వారా చెప్పేంతవరకు గుర్తించని తన అజ్ఞానానికి మనస్సు కలుక్కుమంది. కేవలం ఐదారు సంవత్సరాల సహవాసానికే రెండు రోజులు శిరీష లేకపోతే తల్లడిల్లిపోయాడు. అమ్మది ఎంత లేదన్నా కనీసం ముప్పై, నలభై ఏండ్ల సహచర్యం నాన్నతో. నాన్నను నా దగ్గరుంచుకుంటాను. ఇక్కడి వాతావరణం నాన్నకు సరిపడుతుంది, పిల్లలతో ఆడుకుంటూ ఉంటాడు అని అన్నయ్య అనగానే తను అమ్మను తీసుకొచ్చేసాడు. కనీసం వాళ్ళను ఒక్కమాటైనా అడక్కుండా ఈ నిర్ణయం తీసేసుకున్నాం.

తాను ఎన్ని సౌకర్యాలు కలిపిస్తేనేం, అమ్మ సంతోషంగా ఎలా వుంటుంది. ఇంత చదివిన తన బుర్రకి ప్రాక్టికల్‌గా ఆ బాధ అనుభవిస్తే తప్ప అర్థం కాలేదు.

ఛ... ఈ విషయం తనకు చెప్పలేక మనస్సులో ఎంత కుమిలిపోయిందో కదా... అక్కడ నాన్న మాత్రం అమ్మలేనిదే ఎలా ఉంటున్నారో.... తన మీద తనకే అసహ్యం వేస్తుంది. అసలు అప్పటికన్నా ఈ వయసులోనే వారికి ఒకరితోడు ఒకరికి అవసరం. చిన్నప్పటి నుండి ఇద్దరి గురించి తెలిసిన తామే వారిద్దరినీ విడదీసి, వారి ఇష్టాఇష్టాలతో ప్రమేయం లేకుండా చేసారు.

మరుక్షణం ఏడుస్తున్న తల్లి పాదాలనం

## అఫ్తాబ్ కబుర్లు...

అఫ్తాబ్ శివదాసానీ చెప్పిన కబుర్లు...

★ నాకేమీ సినిమా బ్యాక్‌గ్రవుండ్ లేదనేగా నా మీద రూమర్స్ పుట్టిస్తున్నారు.

★ ఒకేసారి పది మంది గర్ల్ ఫ్రెండ్స్‌ని మెయిన్‌టెయిన్ చేస్తానని చెప్పారట కో-స్టార్స్. నాకంత కెపాసిటీ లేదు.

★ ఈ ఇండస్ట్రీలో నాకెవరూ గాడ్ ఫాదర్ లేరు.

★ నేను పెర్ఫెక్ట్ జంటిల్మాన్‌ని.

-రాధ

అతని కన్నీళ్ళు అభిషేకిస్తుంటే, ''నన్ను క్షమించమ్మా! నా పాపానికి నిష్కృతి లేదు. ఇప్పుడే వెళ్ళి ఈ రాత్రికే నాన్నను తీసుకొస్తానమ్మా.. ఎప్పటికీ మీ ఇద్దరూ ఇక్కడే వుండాలమ్మా...'' అంటూ తలెత్తిన అతనికి తల్లి కళ్ళలో కోటికాంతులు లీనమై కన్పించాయి.